మంచి అమ్మ
ముప్పాళ్ళ రంగనాయకమ్మ

"ఓరేయ్! బాబిగా! ఈసారి లేవక పోతే నేనే లేపి కూర్చో బెడతాను. ఏమను కుంటున్నావో, గంటనుంచీ అరవలేక చస్తున్నాను— మళ్లా ముసుగు పెడుతున్నావూ? కొంటి వెధవా!... ఏడు దాటుతోందిరా! నేనిక వంటాగింటా చూసుకోవద్దూ? లేచిరా! మొహం కడుక్కో. నీళ్లుపోస్తాను - లేస్తున్నావా?"

ఓ అరగంట నుంచీ అలాగే అరుస్తోంది శకుంతల ఉండీ ఉండీ. ఐదారు నిముషాలకోసారి గది గుమ్మం దగ్గిరికెళ్ళి కొడుకు పవ్వళించిన మంచంకేసి తొంగి చూసి వెనక్కి వస్తోంది. ఏడేళ్ల బాబిగాడికి పొద్దుటే లేచి మొహం కడుక్కోవటం — నీళ్ళోసుకు బట్టలు మార్చటం— తిండి తిన గానే బడికి పోవటం— లాంటి కార్యక్రమం బొత్తిగా గిట్టనిది. వాళ్ళమ్మ ఎంత అరుచుకుంటోన్నా తనకి పట్టనట్టు, దుప్పటిగళ్ల లెక్క పెడుతూనో— దారాలు లాగి వేళ్లకి చుట్టుకుంటూనో— అమ్మ వచ్చేస్తోన్న పడి విప్పేస్తే దుప్పట్లో దూరి కళ్లు బిగించేస్తూనో— ఏదో ఒకటి చేస్తూ గమ్మత్తుగా సాధ్యమైనంత ఎక్కువ కాలం మంచం మీద గడప టానికో ప్రయత్నిస్తూంటాడు. చివరి కెప్పటికో విసిగి పోయిన శకుంతల అట్లకాడపట్టుకు రుస రుస లాడుతూ గదిలోకి వచ్చేస్తోంటే— "లేచి పోయానే అమ్మా!" అంటూ నవ్వేస్తూ మంచం దూకి ఎదురు పరుగెడతాడు— పాపం బాబిగాడెందుకైనా పరధ్యాన్నంగా ఉన్నప్పుడు ఆ ఫలితం కాస్తా వీపు భరించటం కూడా కద్దు.

"ఏంరా? లేవవురా? నే వచ్చేదా?" శకుంతల మళ్లా కేక పెట్టింది. బాబిగాడు నెమ్మదిగా బుర్ర మీదికి దుప్పటి జరుపుకున్నాడు. ఎంతకీ సుపుత్రుడు లేచి వచ్చే జాడ లేకపోతే శకుంతల నిజంగానే అట్లకాడ పట్టుకు బయల్దేరింది విసురుగా.

మ్యావ్.... మ్యావ్...

"ఎక్కడబ్బా! తెల్లారినప్పట్నుంచీ ఇలాగే పిల్లిపిల్లలేవో అరుస్తోన్నట్టు విన్పిస్తోంది..."

మ్యావ్.... మ్యావ్...

"బావుంది. కొట్టుగదిలో పిల్లిగాని ఈనిందేవిటి ఖర్మ" శకుంతల దారి కాస్తా కొట్టుగదికేసి మళ్లింది. తలుపులు తెరిచి చూస్తే లోపలేం ఉన్నట్టు లేదు.— ఎందుకైనా మంచిదని... "ఇష్.. ఇష్...." అంది తలుపుల మీద గట్టిగా కొడుతూ.

మ్యావ్... మ్యావ్... మ్యావ్..

ఆ అరుపులేవో సన్నగా కిటికీ వెనక నుంచి విన్పిస్తోన్నట్టయింది.

"బాగానే ఉంది గోల. కంటికి కన్పించకుండా అరిచి చస్తోంటే ఎలా చచ్చేది?" విసుక్కుంటూ ఓ అడుగు ముందుకు వేసి కిటికీ రెక్క తీసిందో లేదో ఛెంగున దూకనే దూకిందో నల్లని.... చక్కని, చిన్నారి పిల్లిపిల్ల— "మ్యావ్..." చెవ్వుమని అరవబోయి తమాయించుకుంది శకుంతల— పిల్లులంటే ఆవిడ కేమంత ఇష్టం లేదు. సరిగదా పెద్ద పెద్ద పిల్లులంటే భయం కూడాను. గదిలోకి దూకుతూనే మ్యావ్— మ్యావ్.... అంటూ కంగారుగా కాస్త మేర తిరిగి పప్పుడబ్బాలు సర్దిన బల్లకిందికి దూరబోయి బియ్యం బస్తా వెనక్కి పరిగెత్తింది పిల్లిపిల్ల.

నల్లగా నిగనిగ లాడుతూ.... రబ్బరు బొమ్మలా గెంతుతోన్న పిల్లిపిల్లని చూస్తే శకుంతలకి కాస్త ముచ్చటేసింది.

"ఒరేయ్! రామూ! నిన్నే రోయ్! పిల్లి పిల్ల వచ్చిందిరా! పిల్లిపిల్ల, భలే ఉందిలే.... ఎంచక్కా నల్లగా.... బొద్దుగా ఎంత ముద్దొస్తోందనుకున్నావ్ లేచిరా! లేచిరా! నా మాట నమ్మక పోతే లేచివచ్చి నువ్వే చూడు...." శకుంతల అరుపులేనా పూర్తి కాకుండా హాజరై పోయాడు బాబిగాడు. అమ్మ మాట నమ్మటం అలా ఉండిచి వాడికే విన్పించింది పిల్లిపిల్ల అరుపు. దుప్పటి గిరవాటెట్టి మంచం వెనక్కితోసి ఒక్క గెంతులో గది బయట పడి బాణంలా దూసుకొచ్చాడు—

"పిల్లిపిల్లే! నిజంగానే! ఏదీ? ఏదీ?.... ఎక్కడా?"

"అదిగో! ఆ బియ్యం బస్తా వెనక్కి దూరింది. అదే ఉంటుందిలే, నువ్వు నడు."

మ్యావ్... మ్యావ్.

"నిజమేనేవ్ అమ్మా! పిల్లిపిల్ల! పిల్లిపిల్ల!" సంతోషం పట్టలేక గంతులేస్తూ బియ్యం బస్తా మీది కెక్కి నించున్నాడు బాబిగాడు.

మ్యావ్... మ్యావ్...

"భలే! భలే! ఇక్కడే ఉంది. బస్తా వెనకాత ఉంది." దభీమని కిందికి ఉరికి— "పిల్లీ! దా! మ్యావ్... మ్యావ్! బైటకిదా!" అంటూ పిల్లిపిల్లకి పిల్లి భాషలోనే స్వాగతం పల్కుతూ గోడ వారగా మోకాళ్ల మీద ఒంగుని బస్తా వెనక్కి చేతులు పోనిచ్చాడు.

"ఒరేయ్ అల్లరి వెధవా! ఆ మూలనేదైనా ఉండేను. అదే బైటి కొస్తుంది. నువ్విటతరికిరా!" శకుంతల కొడుకుని వారించే ప్రయత్నం చేసింది— మ్యావ్... మ్యావ్.... అంటూ ఆ పిల్లి పిల్ల బాబిగాడి చేతులకి అందకుండా తల బైటికి పెట్టి ఓ క్షణం కన్పించకుండా కన్పించి గోడపక్కగా జరిగి పీట కిందికి దూరింది.

"అమ్మా! అమ్మా! ఇదిగోనేవ్! పిల్లిపిల్ల..! పీటకింద! పీట కింద!" ఉత్సాహం ఉరకలు వేస్తోంటే పీటకిందికి చూస్తూ బోర్లా పడుకున్నాడు.

"ఒరేయ్! అది ఎక్కడికీ పోదుగానీ నువ్వు బయటికి పద. ఇంకా ఎప్పుడ్రా మొహం కడుగుతావ్?" బాబిగాడేమీ విన్పించుకునే స్థితిలో లేడు.

సన్నగా నల్లగా పిల్లిపిల్ల తోక కాస్త కన్పించే సరికి దాన్ని గట్టిగా పట్టుకుని బర్రున బైటికి లాగాడు.— "ఆఁ దొరికిందేవ్ దొరికిందేవ్! పిల్లిపిల్ల, పిల్లిపిల్ల."

"ఒరేయ్! అది కరుస్తుందేమో వదిలెయ్‌రా! వదిలెయ్‌రా!" బాబిగాడు పిల్లిపిల్లని తన పొట్ట కానించుకొంటూంటే శకుంతల ఒళ్లు జలదరించింది— "భలే, బావుంది కదమ్మా! ఆడుకుంటాను. ఆడుకుంటాను." అంటూ పిల్లిపిల్లని పొట్ట కింద నొక్కి పొట్టకి అదుముకొంటూ సగం జారిపోయిన లాగుతో అడ్డదిడ్డంగా వెళ్తాడు వరండాలోకి.

"ఇదేం గోలరా? మంచం మీంచి లేస్తావా పిల్లి పిల్ల సంగతి నీకు చెప్తాను. దానితో ఆట లేమిటి నీకు? దాన్నక్కడ పారేసి వస్తావా రావా? మొహం ఇంకెప్పుడు కడుక్కుంటావ్‌రా?" శకుంతల కంఠశోష గాలిలో లీనమై పోయింది.

"అమ్మా! అమ్మా! ఎంత ముద్దొస్తోందే పిల్లిపిల్ల! కాస్సేపు ఆడుకుంటానే!" గారాం కుడుస్తూన్నట్టు చూశాడు బాబిగాడు.

"కాస్సేపేం ఖర్మ? మొహం కడుక్కుని కాస్త అన్నం తిని వెళ్లి కావల్సినంత సేపు ఆడుకో"— వాడసలు కదిలివస్తే చాలనిపించింది శకుంతలకి.

"పిల్లి పారిపోతుందేమోనే!"

"ఎలా పారిపోతుందిరా? దానికి కిటికీ లెక్కటం రాదులే, ఉండనీ అలా."

"నే నివ్వాళ అన్నం తిననే అమ్మా!"

"అఘోరించావ్‌లే కోతివెధవా! ఇంకా వాగించావంటే వీపు చిట్లగొడతాను. దాన్నక్కడ పడేసి రావేం?"

బిక్కమొహం వేసుకుని నిలబడ్డాడు బాబిగాడు. పిల్లిపిల్లని మరీ గట్టిగా పొట్టకి కర్చుకుని...

మ్యావ్.... మ్యావ్...

"దాన్ని మరీ అలా నొక్కెయ్యకు. చస్తుంది. అరుస్తోంది చూశావా? వదిలెయ్. నేను చూస్తూంటాలే. నువ్వు మొహం కడుక్కురా. కాయితం ముక్కలో పళ్లపొడి వేసి ఉంచాను. తీసికెళ్లు."

పిల్లి పిల్లని వదలటం బొత్తిగా ఇష్టంలేదు బాబిగాడికి. చేసేది లేక కొంచెం చేతులు సడలించాడు. సందుకోసం కాచుకున్న దానిలా దానంతటదే కిందికి దూకి... మ్యావ్... మ్యావ్... అంటూ పొయ్యి వెనక్కి పరిగెత్తింది పిల్లిపిల్ల.

"అమ్మా! అమ్మా! అది పొయ్యిలో పడిపోతుందేమోనే!" ఏడుపే రాబోయింది బాబిగాడికి.

"పడలేదురా! దానికి మాత్రం తెలీదూ కాల్తుందని."

పాపం దానికి నిజంగానే తెలీనట్టుంది నిప్పు నిజం. సరాసరి పొయ్యిలోకే దూర బోయింది పని మూతి కాలిందో ఏమో.... మ్యావ్....మ్యావ్ అంటూ కంగారుగా నీళ్లబిందెలకేసి పరిగెత్తింది.

"అమ్మా! పిల్లిపిల్లకి నిప్పుకాలి ఏడుస్తోందే!"

"నీ మొహం! కాలితే మాత్రం దానికో లెక్కా ఏమిటి? అదే పోతుంది."

"ఇంకా ఎందుకే అలా అరుస్తోంది?"

"అయ్యో నా ఖర్మ! నువ్వు వెళ్లరా! వెళ్లి మొహం కడుక్కుంటూ ఉండు. నీళ్ళు చల్లారి పోతున్నాయ్, ఇంకా ఎప్పుడవి గుమ్మరించను?"

బాబిగాడు ఓ అంగుళం మేరైనా కదలకుండా యధాప్రకారం నించునే ఉన్నాడు— "నీళ్లు నిన్ననే పోసుకున్నాను కదే!"

బాగానే కోపం వచ్చింది శకుంతలకి— "నోరు పెట్టుకు అరుస్తోంటే నీకిలాగే ఉంటుందిలే— నించో, నించో అట్లకాడ తెచ్చి

మరుకు తగిలించానంటే నీ నెమెగుడూ.నే
న్వ్వా."

"అమ్మా ! అమ్మా ! పిల్లి పిల్ల పెరుగు తాగు
గిందేవ్ ! పెరుగు.... పెరుగు." చప్పట్లు
కొడ్తూ గంతులేశాడు బాబిగాడు.

"అయ్యో ! అయ్యో ! నీకు పోయేకాలం రానూ! ఇవ్వెక్కడ దాపరించావే నా ప్రాణానికి. పిల్లవాడికి పెడ్దాంకదాని మీగడ పెరుగు తీసి అట్టే పెట్టాను. మూతి పెట్టి నాకనే నాకావ్. ఉండు నీ పని చెప్తాను. కిటికీలోంచి గిరవాటెడతాను. ఇద్దరి తెగులూ కుదుర్తుంది. ఇంకాసైతే పాల గిన్నె తొయ్యనే తోసేదానివి "—నిజంగానే శకుంతల పిల్లిపిల్ల మెడమీద తోలు పట్టుకు సాగదీస్తూ కిటికీ వేపు నడవ బోయింది.

ఘొల్లున గోలపెట్టాడు బాబిగాడు— "అమ్మా ! అమ్మా ! దాన్ని పారెయ్యకే. పారెయ్యకే. నేను మొహం కడుక్కుంటానే. నీళ్లు పోసుకుంటానే. అమ్మా ! పిల్లి పిల్లని ఉంచవే.... నే నాడుకుంటానే."

"నిజంగా మొహం కడుక్కుంటావ్ కదూ ? అయితే తొందరగా వెళ్లు." చేతిలో పిల్లిపిల్లని అంత ఎత్తు నుంచే వదిలేసింది శకుంతల.

దబ్బున కిందపడి అయోమయంగా పొయ్యికేసే పరిగెత్తింది పిల్లిపిల్ల.

"అమ్మా ! అది మళ్లా పొయ్యిలో దూరి పోతోందే !"

"ఒరేయ్ ! ఇక నేను వాగలేను. ఇదిగో ! దాన్ని జాగ్రత్తగా దాస్తున్నాను. చూశావా ?" కూరగాయలన్నీ ఓ వారగా పోసి ఆ బుట్ట కాస్తా పిల్లి పిల్ల మీద బోర్లించింది శకుంతల.

"అమ్మా ! అది చచ్చిపోతుందేమోనే !"

"అది కాదు. నేను చస్తున్నాను ముందు.

# మంచి అమ్మ

నిక్షేపంలా దానికి గాలి వెళ్తోంటే ఎందుకు చస్తుంది ? తెగులా ? ఇంకా వెళ్లావేం ?

బాత్‌రూంకేసి ఒక్క పరుగు తీశాడు. బాబిగాడు

"హమ్మయ్య ! ఇప్పటికి కదిలాడు." అనుకొంటూ వంకాయలు ముందు వేసుకు కూర్చుంది శకుంతల. ముక్కలు తరిగి కత్తిపీట ఎత్తుతోంటే!

"అమ్మా ! టవలే, టవలే." అంటూ నీళ్లు కోడుతోన్న ఒంటితో రానే వచ్చేశాడు బాబిగాడు.

"అదేమిట్రా నువ్వే నీళ్లు పోసేసుకున్నావా ? మొహం కడుక్కుంటూ ఉండరా ! నేను వేన్నీళ్లు తెచ్చి సబ్బుతో రుద్ది పోస్తానని చెప్పలా ? రోజూ పోస్తోంటే ఎరగవూ ?— నీ కెందుకురా ఆ తొందర ? అసలు మొహం సరిగ్గా తోముకున్నావూ?"

"సుబ్బరంగా కడుక్కున్నానే అమ్మా ! నేను నిజంగా నీళ్లు పోసుకున్నానే !"

"ఎలాగో అఘోరించు. నీతో వాగలేను. నాకసలే ఆలశ్యమై పోతోంది.... ఇంకా ఎందుకలా మోడులా నిలబడ్డావు ? ఒళ్లు తుడుచుకుని లాగు తొడుక్కోవేం ?"

లాగుతోనే ఒళ్లు తుడిచేసుకుని తర్వాత తొడిగేసుకుని బుద్ధిగా వచ్చి పీటవాల్చుకు కూర్చున్నాడు బాబిగాడు.

"మ్యావ్ ! మ్యావ్...." బుట్టలోంచి అరుస్తోంది పిల్లిపిల్ల. శకుంతల బాబిగాడికి పెరుగూ అన్నం కలిపి కలిపి దగ్గరికి తోసింది పళ్లెం.

"అమ్మా ! పిల్లిపిల్ల పెరుగూ అన్నం తింటుంది కదే ?"

"ఆఁ తింటుంది. కంచం దగ్గిర వెధవ ఎంగుళ్లు పోశావంటే డొక్క చీరేస్తాను."

మ్యావ్— మ్యావ్.... అరుస్తూ పిల్లిపిల్ల బుట్ట ఎత్తుకోటానికి నానా అవస్థ పడుతోంది. ఆ బుట్ట కాస్త వెనక్కి జరిగి దాని పీక మీద పడింది. పాపం అది గింజుకుంటోంటే బాబిగాడు మరి వూరుకోలేక పోయాడు. ఛెంగున పొయ్యి వెనక్కి దూకి పిల్లిపిల్ల మీది బుట్ట కాస్తా ఎత్తేసి పళ్లు నూరుతూ కసిగా వాకిట్లోకి గిరవాటె ట్టాడు. ఆపదలో చిక్కిన ఓ అనామక జీవిని రక్షించినంత ధీమాతో నిటారుగా నిలబడ్డాడు.

"ఆదేం పనిరా కోతివెధవా ? పోనీ ఎత్తినవాడివి వూరుకోక ఏవిటా గిరవాటెట్టటం ? ఇక చాలుగాని వెళ్లి కూర్చుని తిండి తిను."

పిల్లిపిల్ల మ్యావ్.... మ్యావ్.... అంటూ వచ్చి బాబిగాడి కాళ్లచుట్టూ తిరిగింది. బాబిగాడు పీట దగ్గిరికి నడుస్తోంటే అది కూడా చిన్నారి తోక ఉండలా చుట్టుకొంటూ వెనకే వచ్చి పీట కోడు కానుకుని పడుకుంది— ఆ దృశ్యం చూసుకొంటూంటే బాబిగాడి సంతోషానికి హద్దు లేకుండా పోయింది— తనంటే పిల్లిపిల్లకి చాలా ఇష్టం. తన వెనకే తిరుగుతూ పిల్లి భాషలో ఏవిటో చెప్తోంది కూడాను— పిల్లి పిల్లను తను అచ్చంగా ఉంచేసుకుంటే.... ? తళుక్కున మెరిసిన ఆ వూహా తాలూకు కాంతి బాబిగాడి మొహం నిండా ప్రకాశించింది— "అమ్మా ! అమ్మా ! ఈ పిల్లిపిల్ల అచ్చంగా నాదేనే ! దీన్ని నేను పెంచుకుంటానే !"

"భగవంతుడా ! ఇదెక్కడి గోలరా తండ్రీ ! నేలన పోయేదాన్ని నెత్తిన రాసుకున్నాను."— శకుంతల పశ్చాత్తాపంతో స్వగతం చెప్పుకుంది. బాబిగాడేం విన్పించుకోలేదు— వాడి ఆలోచనంతా గోపీగాడి పిల్లిబొమ్మ మీదికి పోయింది— వాడి బొమ్మ సంచీలో పెట్టి బళ్లోకి తీసుకొచ్చి ఎంత మందికో చూపించాడు— మేష్టరు కూడా పిల్లి బొమ్మ చూసి చాలా బావుందన్నారు.— మద్రాసు నుంచో కలకత్తా నుంచో వాళ్లన్నయ్య తెచ్చి పెట్టాడటదాన్ని— వాడు దాన్ని అస్తమానూ చూసుకొంటూ మురిసి పోవటమేను. సంచీలో దాచేసినా మళ్లా ఎవరైనా వస్తోంటే గొప్పగా బయటికి తీసి ఆడిస్తూ కూర్చుంటాడు. "ఒక్కసారి ముట్టుకోనివ్వరా గోపీ !" అంటే కొంచెం ఒప్పుకున్నాడు గానీ కీ ఇచ్చి అరిపిస్తామంటే వద్దనేశాడు. వాడి బొమ్మ....

"ఒరేయ్ ! ఏవిటా కొంగ జపం ? కంచంలో చెయ్యి పెట్టవేం ?" ఒక్క అరుపు అరిచింది శకుంతల. బాబిగాడు గబగబా రెండు ముద్దలు నోట్లో కుక్కేసుకున్నాడు— చటుక్కున గుర్తు వచ్చినట్టు, ఓ ముద్ద తీసి పిల్లిపిల్ల ముందు వేశాడు కంచం పక్కన— పిల్లిపిల్ల పెరుగూ ముద్ద ఆత్రంగా నాకబోయి మూతి వెనక్కి లాక్కుంది మ్యావ్.... మ్యావ్.... అంటూ నేస్తం కేసి జాలిగా చూసింది.

"ఏం ? నీకు నచ్చలేదూ ?" ప్రేమగా చూశాడు నేస్తం.

"అమ్మా ! పిల్లి పిల్లకి పెరుగూ అన్నం నచ్చలేదంటోందే ?"

"ఆహా ! నీకు చెప్పింది." కసురుకుంది శకుంతల.

పిల్లిపిల్ల శకుంతలకేసి చూసి మళ్లా అరిచింది "—మ్యావ్.... మ్యావ్...."



"అదిగో మ్యావ్ అంటోందే ! ఆకలేస్తోందని చెప్తోందే ?"

మహా విసుగొచ్చింది శకుంతలకి— "దాని గోలెందుకురా నీకూ ? గబగబా తిండి తిని లేవరా! ఎనిమిదవుతోంటే ఇంకా ఏం బడీ.... ఏం చదువూ...." అంటూ సాగదీసుకొంది.

బాబిగాడు బిక్క మొహం వేశాడు. పాపం పిల్లి పిల్లకి అంత ఆకలేస్తోంటే తనొక్కడే ఎలా తినేస్తాడేపిటి ? వూహూ ! తనకీ ఒద్దు.

"ముద్ద ఎత్తవేంరా ?"

"తిన బుద్ధి కావటం లేదే"

శకుంతల కొడు మొహంలోకి దీర్ఘంగా చూసింది— "ఆఁ" అంటే ఏడ్చేసేలా ఉన్నాడు— పిల్లిపిల్ల మోకాలు నిలపకుండా కంచం చుట్టూ తిరుగుతూ తెగ అరుస్తోంది— చెప్పద్దూ ? శకుంతలకి కాస్త జాలి వేసింది— "అయ్యో పాపం! పసి ముండ. తల్లి దగ్గిర్నుంచి ఎలా తప్పించు కుందో ! ఆకలేసి చస్తోంది లాగుంది" అనుకొంటూ ఓ పాత రేకుగిన్నె వెదికి కాసిన్ని పాలుపోసి పిల్లిపిల్ల ముందు పెట్టింది

"దాని ఆకలి పోతుందిలే. ఇక నువ్వు తిను."

పిల్లిపిల్ల పాలగిన్నెలో పెట్టిన మూతి ఎత్త కుండా చుప్.... చుప్.... మంటూ నాకేస్తోంటే బాబిగాడికి మహా ముచ్చటేసింది— గబ గబా రెండు పెరుగూ ముద్దలు మింగేసరికి పిల్లిపిల్ల తలెత్తి మళ్ళా అరిచింది— "మ్యావ్.... మ్యావ్..'

పాల గిన్నెలో ఒక్క పాలబొట్టు కూడా మిగ ల్లేదు.

"అమ్మా ! ఇంకాసిన్ని పాలు పొయ్యవే."

"ఇక చాల్లేరా ! ఉన్నవన్నీ దానికే పోసేస్తే ఎలా ? రాత్రికి పెరుగో ?"

"మ్యావ్ ..... మ్యావ్ ........" పిల్లి పిల్ల నేస్తంకేసి చూసింది దీనంగా.

"అమ్మా ! దానికి కడుపు నిండ లేదేమోనే !"

"అసలు నిండనే కూడదురా ! అజీర్తి చేసి చస్తుంది."

నమ్మకం కలుగలేదు బాబిగాడికి. ఆకలి తీరే వరకూ కడుపునిండా తినద్దూ ? నిండితే జబ్బు చేస్తుందా ? అంతా వుత్తదే ! "పోనీ రాత్రికి నేను పెరుగు వేసుకోనే ! నిజంగా వేసుకోనే ! కాసిన్ని పాలు పిల్లి పిల్లకి పొయ్యవే. అమ్మా !" దీనంగా అడుగు తోన్న కొడుకుకేసి చిత్రంగా చూసింది శకుంతల "ఇదేం చోద్యం రా? నీ ప్రేమలూ నువ్వూనూ." విసుక్కొంటూ వుగ్గిన్నెడు పాలు మళ్ళా రేకు గిన్నెలో ఒంచింది. — ఆ నాలుగు బొట్లూ నాకేసి మళ్ళా తలెత్తి అరిచింది పిల్లిపిల్ల "మ్యావ్......"

"మ్యావ్ లేదు. గీవ్ లేదు..... నోరు మూసుకుపో వెత్తి చితగ్గొడతాను." పిల్లిపిల్లని అలా తిట్టడం బాబిగాడికి చాలా కష్టం వేసింది. పాపం దాని ఆకలి కూడా సరిగ్గా తీరలేదు. — మరేం చేయలేక చటుక్కున గ్లాసుడు నీళ్ళూ చేతిమీద ఒంచేసుకుని లేచి పోయాడు. "అయ్యో ! అయో ! అదేం తిండిరా ? ఇవ్వాళ నీకేం వచ్చిందిరా ?" అంటూ నెత్తీ నోరూ బాదుకుంది శకుంతల. తనని కాదే అన్నట్టు పిల్లి పిల్లని ఎగరేసి ఎత్తుకుని గదిలోకి పరుగెత్తాడు

49 వ పేజీ చూడండి



# మంచి అమ్మ

19 వ పేజీ తరువాయి

బాబిగాడు.

"ఒరేయ్! చొక్కా తొడుక్కుని సంచీ సర్దుకో. నేనొచ్చి తల దువ్వుతాను." బాబిగాడి వుత్సాహమంతా చచ్చిపోయింది. బళ్ళోకి వెళ్ళిపోతే .....? అమ్మో! అమ్మ పారెయ్యదూ?

"ఏమిరా ఇంకా అలా నించున్నావ్?" శకుంతల అరచేతిలో కొబ్బరినూనె ఒంచుకొని వచ్చింది బాబిగాడి నెత్తికి రుద్దటానికి.

బాబిగాడు కాస్త తెలివితేటలు వుపయోగించి మారాం చేస్తున్నట్టు ముద్దుగా అన్నాడు — "నీళ్ళోసుకుని అన్నం తినేసి కావలసినంతసేపు ఆడుకోమన్నావుగా?"

"అయితే బళ్ళోకి వెళ్లనంటావా? అమ్మో ఇంకేమన్నా వుందా? నాన్నకి తెలిస్తే కోప్పడరూ? మధ్య నన్ను తిడతారు."

ఏం చెయ్యాలో పాలుపోలేదు బాబిగాడికి. తల దువ్వించుకున్నాడు. అన్నీ అయిష్టంగానే. పిల్లిపిల్లను వదలటమే మహా కష్టం. మ్యావ్ ....... మ్యావ్.... అంటూ అది బాబిగాడి కాళ్ల చుట్టూనే ప్రదక్షిణాలు చేస్తోంది.

"ఒరేయ్ రామూ! మీ రామూ వున్నాడాండీ?" వీధిలోంచి గోపాలం కేక బాబిగాడికి, శకుంతలకీ కూడా విన్పించింది.

"ఆ వున్నాడు. వున్నాడు. లోపలికి రా! కాస్త తొందరగా వీణ్ణి బళ్ళోకి తీసికెళ్ళు. పొద్దుట్నుంచీ అరవలేక చస్తున్నాను." అంది శకుంతల వంటింట్లో కూర్చునే.

బాబిగాడు స్వయంగా వీధిలోకి వచ్చి మహా సంతోషంగా గోపాలాన్ని ఆహ్వానించాడు — "నీకో గమ్మత్తు చూపిస్తానురా గోపీ! రా గదిలోకి. గమ్మున రావాలి."

లోపలికి అడుగుపెట్టీ పెట్టగానే గోపీగాడి కంట పడనే పడిందా గమ్మత్తు — పిల్లిపిల్ల! నల్లగా బొద్దుగా....... ఎంచక్కా వున్న చిన్నారి పిల్లిపిల్ల బాబిగాడు గర్వంగా దాన్ని చేతులతో ఎత్తి బుజాలమీద పెట్టుకున్నాడు. ఒళ్లంతా రాచుకున్నాడు — "ఇది నాదే. అచ్చంగా నేను పెంచుకుంటాను." వాడి కళ్లలో అపూర్వమైన ఆనందం తొణికిస లాడింది.

గోపాలం సంచీ దానంతటదే జారి కిందపడిపోయింది. వాడుకాస్తా పిల్లిపిల్ల దగ్గరికి పరిగెత్తాడు "ఎక్కడిదిరా రామూ? ఎక్కడిదిరా నీకు?" ఆశగా అడిగాడు.

"నాదే ఇది. మా అమ్మకూడా పెంచుకోమంది."

"ఎక్కడిదిరా నీకు?"

"చూశావా ఎంత బావుందో! ఇలా పట్టుకో. కరవదులే. పాపం చాలా మంచిది. ఎంచక్కా నీకు ముద్దు రావటంలా?"

పిల్లిపిల్లని అపురూపంగా అందుకున్నాడు గోపాలం. మెత్తమెత్తగా వాడి చేతులు నాకుతూ స్నేహం ప్రదర్శించింది పిల్లిపిల్ల.

"బావుంది కదూ?"

"ఆ ఎంతో బావుంది."

"ఆ నాకు నచ్చింది. బాగా నచ్చింది."

"మరేమో మా అమ్మ పాలు పోస్తే గబగబా


## భారీయెత్తున దేశరక్షణకు
## ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి



## ఋజువైన పామాలివ్ పద్ధతితో మీ శిరోజాలను సౌందర్యవంతం చేసుకోనండి

### పామాలివ్ పెర్‌ఫ్యూమ్డ్ కోకొనెట్ హెయిర్ ఆయిల్...

మీ జుత్తును పోషిస్తుంది. నిడుపైన, ఒత్తుగావున్న జుత్తు పామాలివ్‌తో సహజంగా అమరుతుంది. మనోహరమైన మూడు సువాసనలతో దొరుకుతుంది — గులాబి, లవెండర్, మల్లె.

### పామాలివ్ కోకొనెట్ ఆయిలు షాంపూ...

ప్రఖ్యాత పద్ధతితో ప్రశస్తమైన కొబ్బరి నూనెతో ప్రత్యేకంగా తయారు చేసినది. దీనిని ఉపయోగిస్తే జుత్తుకు కొత్త అందం సమకూడుతుంది. పామాలివ్ యొక్క అపారమైన, పరిపోషక నురగ మీ జుత్తును, తలమీది చర్మాన్ని చక్కగా పరిశుభ్రపరుస్తుంది. మీ జుత్తు కుసుమ కోమలంగా, ఆరోగ్యంగా పెరుగుతుంది.

అధునాతన భారతీయనారులు శిరోజసౌందర్యం కోసం పామాలివ్ ఎంచుకొంటారు

PCM-SPA TEL

తాగేసింది...... పాపం ఇంకా పోస్తే తాగుతుందేమోనుకో. మరి లేవుగా అన్ని పాలు. అయినా ఎక్కువ పాలు తాగకూడదని మా అమ్మే చెప్పిందిలే — అమ్మో ! నువ్వు పడేస్తావో ఏమో ! ఇలా ఇచ్చెయ్ ! "

" ఇంకాస్సేపు నా దగ్గరే వుండనివ్వరా ! "

చటుక్కున గోపీగాడి పిల్లిబొమ్మ మాట గుర్తుకు వచ్చింది బాబిగాడికి. " ఏది ? నీ బొమ్మేదీ ? నీ పిల్లి బొమ్మ తేలేదూ ? "

అయిష్టంగానే చెప్పాడు — గోపాలం — "తెచ్చాను. సంచీలో వుంది."

" ఏదీ ? తియ్యి. చూద్దాం. పిల్లిపిల్ల దగ్గిర పెట్టి చూద్దాం." ఉత్సాహంగా తనే గోపీగాడి సంచి ఎత్తి కిందికి దిమ్మరించాడు. బాబిగాడు — గుండ్రటి రబ్బరు పిల్లిబొమ్మ కాస్తా దొర్లి వెళ్లి దూరంగా పడింది. — దాన్ని తెచ్చి పిల్లిపిల్ల దగ్గిర పెట్టాడు. ఛా ! ఏమిటో వెర్రిగా అనిపించింది ఇద్దరికీ — పిల్లిపిల్ల మ్యావ్....... మ్యావ్....... అంటూ నోరు తెరిచి అరుస్తోంది నిజంగా — బొమ్మ మాత్రం అలాగే.. పెట్టింది పెట్టినట్టే కూర్చుంది మట్టి బెడ్డలా — పిల్లిపిల్ల ఒక్కచోట నిలబడకుండా గునగునా నడిచేస్తోంది. మాటి మాటికీ తోకాడిస్తోంది. కళ్లు తిప్పి కిందికీ మీదికీ చూస్తోంది. — నిజం పిల్లిపిల్లలాగే వుంది.

# మంచి అవ్వు

గోపీగాడికి చాలా సిగ్గువేసింది— ఛా ! తన బొమ్మని చూడటానికే సిగ్గువేస్తోంది. నడవదు. ఎటూ చూడదు. తలేనా తిప్పదు. ఎందుకిలా ఉత్తినే కూర్చుని ఉంటే.... ? ఏం సరదా వేస్తుందని.... ?

గమ్మని పిల్లిబొమ్మని కాస్తా సంచీలో అడుక్కి కుక్కేశాడు— "నీ పిల్లిపిల్లే బావుందిరా రాముా! మనం దీనితోనే ఆడుకుందాం."

"నిన్న నీ బొమ్మని సరిగ్గా చూపించనే లేదు నువ్వు." నిష్ఠూరం వేశాడు బాబిగాడు.

"కావాలంటే దాన్ని నీకే ఇచ్చేస్తాలే."

"నాకెందుకూ ? నాకు అచ్చం పిల్లిపిల్ల ఉందిగా ?"

"మీరిద్దరూ ఏం చేస్తున్నార్రా ఇక్కడ ? అయ్యా రాతా ? ఏదో శాస్త్రం చెప్పినట్టు ఒకళ్ల కిద్దరయ్యారా ? ఏవిరా గోపీ ! బళ్లోకి వెళ్తానని వచ్చి ఇక్కడే కూర్చుండి పోయావూ? ఇప్పటికైనా లేవరేం ?"

శకుంతల గావుకేక వేసుకుంటూ వచ్చింది.

"వెళ్తున్నాం పిన్నీ ! 'వెళ్లి పోతున్నాం."

"ఇంకా ఎప్పుడు ? పొద్దు నడినెత్తికొస్తోంటే —కూర మాడుతోన్నట్టుంది. ఉండండి— మళ్లా వచ్చేసరికి...." గబగబా వచ్చినట్టే లోపలికి పరిగెత్తింది.

"మీ అమ్మ బళ్లోకి వెళ్లమంటోందిరా ?"

అడ్డంగా తల తిప్పాడు బాబిగాడు— "వద్దు ఇక్కడే ఆడుకుందాం."

"మీ అమ్మ మళ్లావస్తే తిట్టదూ ?"

"పోనీ కాస్సేపే ఆడుకుని వెళ్లిపోదాం."

ఆ ఉపాయం గోపాలానిక్కూడా బాగా నచ్చింది —సంచిలు రెండూ ఓవారగా పెట్టేసి పిల్లిపిల్లని గది మధ్య లాక్కు వచ్చి తీరుబాటుగా కూర్చున్నారు స్నేహితులిద్దరూ.

"అవుతే నీ పిల్లిపిల్ల కేం పేరు పెట్టావు ?"

"పేరా ? పిల్లిపిల్లకా ? ఎందుకన్నా ?"

"మరి పేరు ఉండాలిగా? టామీవో—జాకీవో."

"ఛీ ! ఛీ ! అవి వెధవకుక్క పిల్లల పేర్లు."

"పోనీ రాజా అంటే.... ?"

"వూహూ ! రాజా ఏం బావుందని ?"

"అసలీ పిల్లిపిల్ల ఆడదా ? మొగదా ? తేలిపోతే పేరెలా పెట్టటం ?"

"ఎలా మరి ? పెట్టనే కూడదా ?"

"అవుతే మీ అమ్మ నడుగుదామా ?"

"అమ్మో ! బళ్లోకి పొమ్మని తిడుతుంది."

"పోనీ ఏదో పేరు పెట్టేద్దాం గమ్మని."

"అవును. పెట్టేద్దాం. నేనే పెడతాను—

ఓ క్షణం ఆలోచన—

"తొందరగా పెట్టెయ్ మరి...."

"సుందరి.... సుందరి.... మొన్న చంద్రం వాళ్లకి చెల్లాయి పుట్టిందిగా ? సుందరి అనే పేరు పెట్టారు."

"సుందరి.... సుందరి.... భలే బావుంది."

"నిజంగా బావుంది కదూ ?"

"నిజంగా...."

"సుందరి ! ఇటు చూడు. ఇటు, సుందరి !" గట్టిగా అరుస్తూన్న బాబిగాణ్ని కసుక్కున తొడ గిచ్చాడు గోపాలం— "మా అమ్మ వింటే బళ్లోకి పొమ్మని తిట్టదూ ?"

చేసిన తప్పు తెలిసి పోయింది బాబిగాడికి— భగభగ మండుతోన్న తొడ రాచుకుంటూ— "మరీ గట్టిగా గిచ్చేశావు" అన్నాడు కోపంగా గుసగుసలాడుతూ.

"నువ్వలా అరవకు. నేను గిచ్చనులే."

సుందరి చకచకా నడుచుకుంటూ వెళ్లి మంచం కింద దూరింది.

"సుందరి ! నువ్వూ నేనూ జట్టుకదూ ? ఇహారా !'

"కొంచెం నన్ను కూడా పిలవ నివ్వవూ ?"

"పిలూ...."

"సుందరీ ! నువ్వు నా జట్టు కూడా ఉంటావు కదూ ?"

"మ్యావ్.... మ్యావ్."

చప్పట్లు కొట్ట బోతూ ఆగిపోయాడు. గొంతు తగ్గించి నెమ్మదిగా— "నీ జట్టు కూడా ఉంటానంటోందిరా ! మ్యావ్ అంటే నీకు తెలుసా? ఉంటాను అని అర్థం."

"నిజంగానా ? అవుతే నేను బిస్కట్టు తెచ్చి పెడతాను సుందరీ నీకు."

"మ్యావ్...."

'ఏం బ్రదర్ ! పెళ్లయ్యాకా ఇలా చిక్కిపోతున్నావ్? కాస్త బలకరమైన ఆహారం తినరాదూ ?...'

'బ్రహ్మచారిని కాబట్టి, బలకరమైన ఆహారం నువ్వే తిను ! నేనెలావున్నా... అమ్మడైపోయిన వాణ్ని కాబట్టి ఫర్వాలేదు ! నువ్వు చిక్కిపోతే... రేటు తగ్గిపోవచ్చు ! అసలే కొనుక్కోపోవచ్చు !!...'

"ఒద్దంట. ఈ సారి తెలిసిందా ? పాలు తప్పితే ఇంకేమీ వద్దంట."

"దాని మాటలవి నీకెలా తెలుస్తున్నాయిరా. రామూ ?"

"నాకు బాగా తెలుస్తుందిలే. నేను మ్యావ్ భాషతోనే మాట్లాడ గలను. కావాలంటే విను— మ్యావ్ సుందరీ ! ఇలా చూడు."

నిజంగానే తల తిప్పింది సుందరి.

"మ్యావ్ ! మ్యావ్ ! నువ్వు పాలే తాగుతావు కదూ ? మ్యావ్ ! పెరుగన్నం తినవుకదూ ?..."

తోక కదుపుతూ కళ్లు ఆడించింది సుందరి.

"చూశావా ఎలా మాట్లాడానో పిల్లి భాషతో." గర్వంగా చూస్తోన్న బాబిగాడి మీద ఈర్ష్య పుట్టుకొచ్చింది గోపాలానికి— "నాకూ నేర్పవూ ?"

సుందరి ఒక చోటకుదురుగా కూర్చోటం లేదు. అటూ ఇటూ దొర్లి వెల్లకిలా పడుకుంటోంది. లేచి పచార్లు చేస్తోంది. నోరు తెరిచి మూసుకుంటోంది. ఏం చెయ్యాలో తోచనట్టు నానా అవస్థా పడుతోంది.

"సుందరికి నిద్రవస్తోందిరా ! ఆవలిస్తోంది. చూశావా ?" గోపాలం.

"నిజమేరోయ్. నేనూ అదే అనుకుంటున్నాను. ఉండు అవుతే పడుకో బెడదాం." వంకీన వేళ్లాడుతోన్న నాన్నగారి చొక్కా దిగలాగి ఉండలా చుట్టి కుర్చీమీద సర్దాడు బాబిగాడు. గది మూల తిరుగుతోన్న సుందరి నెత్తుకొచ్చి మెత్తగా కుర్చీలో పడుకో బెట్టాడు గోపాలం.

"ఇక నిద్రపోతుందిలే. మనం బళ్లోకి కూడా వెళ్లొచ్చు."

సుందరికి పరుపు నచ్చలేదో ఏమో— తల తిప్పి విసుగ్గా మరో వైపు తిరిగింది.

"ఏమిటీ మీరింకా బళ్లోకి వెళ్లనే లేదూ ? మీ మాటే మర్చిపోయి నా ధోరణిలో నేను కూర్చున్నాను. ఎన్ని గంటలిలా పిల్లిపిల్లతో ఆడుతూ కూర్చుంటారూ ?" ఛెళ్లున బాబిగాడి వీపు మీద చరుపు పడింది. వెనువెంటనే గోపీగాడి వీపు ప్రతిధ్వనించింది— "కంటికి కనిపించారో చీరేస్తాను. దొంగవెధవల్లారా !"

స్నేహితులిద్దరూ తుపాకీ చూసిన కాకుల్లా మాయం ! సుందరి తలెత్తి బిక్కుబిక్కుమంటూ చూసింది.

"నువ్వేమిటే దర్జాగా కుర్చీ ఎక్కి కూర్చున్నావు. అయ్యో ! అయ్యో ! తెల్లచొక్కా ! ఆయన గారు విరుచుకు పడితే నేనేం చెప్పేనూ ? నీకు మెత్త కావల్సి వచ్చిందా ?" అంటూ కసికొద్దీ ఒక్క తోపు తోసింది పిల్లిపిల్లని క్రిందికి— అది కిమ్మనకుండా వెళ్లి మేజా కిందికి దూరిపోయింది.

రోడ్డుకి దూరంగా చింత చెట్టు చాటున కూర్చున్న స్నేహితులిద్దరికీ ఏం చెయ్యాలో తోచలేదు— "ఇప్పుడు బళ్లోకి వెళ్తే మేష్టారు తంతారు."

"మరి ఇంటికి వెళ్తే అమ్మ తిడుతుంది."

"ఇక్కడే కూర్చుందాం."

బళ్లొంచి ఇళ్లకు తిరిగివచ్చే పిల్లల రాకకోసం ఇద్దరూ అక్కడే కాచుక్కూర్చున్నారు."

"మధ్యాన్నం మళ్లా ఇంటికి వస్తావా ? ఆడుకుందాం."

"అమ్మ తిట్టదూ ?"

"ఇవ్వాళ శనివారంగా ? ఎల్లాగూ మధ్యాన్నం బడి ఉండదుగా ? ఎందుకు తిడుతుంది ?"

"అవుతే తప్పకుండా వస్తాను. మా సీతని కూడా తీసుకురానా ?"

"ఓ చంద్రాన్నీ— రమనీ — బేబీసీ — అందర్నీ పిలుద్దాం— ఎంచక్కా మా పెరట్లో రాత్రి అయ్యేవరకూ ఆడుకుందాం."

అంతలోనే మళ్లా దిగులు ముంచుకొచ్చింది— సుందరి ఎలా ఉందో ! గణగణా విన్పించింది బడి గంట— సంతోషంతో గంతులెయ్యాలనిపించింది ఇద్దరికీ— "ఇంటికెళ్లి అన్నం తినేసి వస్తాను." సంచీ తగిలించుకు పరిగెత్తాడు గోపీ.

పెద్ద పెద్ద అంగ లేసుకొంటూ బయల్దేరాడు రాము.

* * *

మధ్యాహ్నం భోజనాలయ్యాక శకుంతల లేదో కుట్టుకుంటూ కూర్చుంది వరండాలో, పెరట్లో జరుగుతోన్న సందడిచూస్తూ. "ఎండ్రా గిరలెత్తి చచ్చిపోతారు." అన్నా విన్పించుకోకుండా ఓ అరడజను మందికి పైగా బాబిగాడి స్నేహితులు వచ్చిపడ్డారు— కుక్కో, నక్కో, ఉడతో అందరూ తలో బొమ్మా తెచ్చుకున్నారు— బాబిగాడి నిజం పిల్లిపిల్ల ముందు

ప్రియుడు : ప్రేయసీ, నిన్ను విడిచి, ఎలా వెళ్లగలను ?

అమ్మాయి : ఎలానా?... బస్ నెంబర్లు 30, 5, 15 ...!

కామేశ్వరి (కాకినాడ)

వాటి సరదా నట్టేట్లో కలిసిపోయింది— అన్నిటినీ వో పక్కగా పడేశారు. మ్యావ్.... మ్యావ్.... అంటూ అరుస్తూ— నడుస్తూ— తిరిగే సుందరి పెద్ద ఆకర్షణై కూర్చుంది వ్యాళ్లకి— "సుందరి సుందరి..." అంటూ అంతా కలిసి చప్పట్లు చరిచారు.

"సుందరా ?.... బావుంది పేరు...." నవ్వుకుంది శకుంతల.

"ఇటు చూడు సుందరీ, ఇటూ" అంటూ దాన్ని తలో వేపుకీ లాగి అల్లరి పెడుతోంటే బాబిగాడికి కోపం వచ్చింది— 'అలా చేస్తే దానికి నొప్పి పెట్టదూ ?" అన్నాడు సుందరిని తన ఒళ్లోకి తీసుకుంటూ.

"లేదురా రామూ ! మరేం చెయ్యం. ఒక్కసారి ఇవ్వవూ ?"

"నే నసలు ముట్టుకోనే లేదురా ! కరుస్తుందా ?"

"అచ్చంగా ఇది నీ పిల్లిపిల్లేనా ?"

"ఏయ్ ! అలా అనకు పిల్లి పిల్లేమిటి ? సుందరి అని చెప్పటం లేదూ వాడు ?"

"రామూ ! మీ సుందరిని ఒక్కసారి బళ్లోకి తీసుకురాకూడదూ ?"

ఎవరికి తోచినట్టు వాళ్లు మాట్లాడేస్తోంటే రణగొణ ధ్వని తయారవుతోంది.

"మనం పిల్లి భాషలోనే మాట్లాడుకుందామ్రా."

"ఓ, అలాగే, ఏయ్ పిల్లీ ! మ్యావ్ ! నీ పేరేమిటీ ?— మ్యావ్ ! నా పేరు నీకు తెలుసా ? బేబీ."

"మ్యావ్! మ్యావ్! పిల్లీ! మ్యావ్ ? సుందరీ! కోవాబిళ్ల తింటావా ? మ్యావ్ ! తినవూ?"

"మ్యావ్ ! మ్యావ్ ! ఎందుకు తినదూ ? నాకిస్తే నేను తినిపిస్తాను. మ్యావ్.... ఇలా ఇవ్వవేం ?"

"మ్యావ్.... రాధ కూడా వస్తే బావుండేది.... మ్యావ్.... ఎవ్వరూ దానికి చెప్పలేదూ ?"

పకపకా నవ్వుకుంది శకుంతల— "నీ పిల్లలు బంగారం కానూ! అసాధ్యుల్లా ఉన్నారు. వీళ్ల భాషలూ వీళ్లూనూ"

కిలకిలా నవ్వులూ— గట్టిగా చప్పట్లూ— గొంతు చించుకుంటూ అరుపులూ.... మధ్య మధ్య తిట్టుకోడాలూ— రక్కుకోడాలూ— నానా గందరగోళం చేసేస్తున్నారు పెరడంతా.

"అల్లరి చెయ్యకుండా నెమ్మదిగా కూర్చుని ఆడుకోండ్రా !"

శకుంతల అరుపు చీడీ కూడా దాట లేదు.— ఘొళ్లుమంటూ గోల విన్పించింది ఏదో ప్రళయం వచ్చి పడ్డట్టు పిల్లలంతా కెవ్వు కెవ్వుమంటూ అరుస్తూ లేచి పోయారు— ఆ గుంపుల్లో ఏం జరుగుతోందో శకుంతలకేమీ అంతు చిక్కలేదు. చేతిలో సూదీ దారం కుర్చీలో పడేసి పరుగు పరుగు పరుగులా నడిచి వెళ్లింది. అందర్నీ తోసేసి తొంగిచూస్తే.... ఝల్లుమంది గుండె ! కుందూ వాళ్ల సీమకుక్క టామీ పిల్లిపిల్లని నోటితో పట్టేసింది. బాబిగాడు రౌద్రమూర్తిలా ఆకుక్కని లాగెయ్యటానికి చేతులు రెండూ దాని కంఠానికి బిగించి బలంగా విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు— అది కాళ్లతో రక్కటానికి ప్రయత్నిస్తోన్నా, లెక్క చెయ్యకుండా దానితో పెనుగులాడుతున్నాడు. ఇద్దరు ముగ్గురు పిల్ల వెధవలు దాని తోక పట్టుకు వెనక్కి లాగెయ్యటానికి తంటాలు పడుతున్నారు. మిగతా వాళ్లు కాస్త దూరంగా నిలబడి భయం భయంగా చోద్యం చూస్తున్నారు— పిల్లిపిల్ల భయంతో మ్యావ్.... అన్నప్పుడల్లా బాబిగాడి ఆవేశం పెచ్చు పెరిగిపోతోంది— ఎందుకూ కొరగాకుండా పోతోన్న వాడి శ్రమ చూస్తే శకుంతలకేం పాలుపోలేదు. కాళ్ళూ చేతులూ ఆడనట్టయింది ఒక్క క్షణం —మరుక్షణంలో కాస్త చొరవ చేసి కర్రల మోపు దగ్గిరికి పరిగెత్తి చేతికందిన ఓ బెత్తం తీసుకొచ్చి టామీ నడ్డిమీద ఒక్క దెబ్బ వేసింది.

ఖయ్యోమని అరుస్తూ దొడ్డంతా పరిగెత్తింది టామీ. కర్ర పట్టుకుని వెంటపడింది శకుంతల. రెండుసార్లు అటూ ఇటూ పరిగెత్తి ఒక్క గంతులో దొడ్డి గోడ ఎక్కి మాయమైంది. శకుంతల వెనక్కి తిరిగి చూసేసరికి బాబిగాడు పిల్లిపిల్లని ఒళ్లో కూర్చోబెట్టుకుని మృదువుగా దాని మెడా ఒళ్లూ నిమురుతున్నాడు. — పిల్లలంతా దగ్గిర చేరి తలో విధంగా సానుభూతి కురిపిస్తున్నారు.

" వెధవ కుక్క గోడదూకి పన్పేసిందిరా ! మనం

ఫ్రూటోల్
ఆరోగ్యాన్ని జీర్ణశక్తిని
బలాన్నియిచ్చే
రుచికరమైనపానీయం
శాహెన్‌బ్రాండ్ నాకి
ఫ్రూటోల్
మాత్రమే
ఇండియాక్యానింగ్ ఇండస్ట్రీస్
విజయవాడ-3
*
ఆంధ్ర ప్రదేశ్‌కు ఏజంట్లు:
ఆక్మి ట్రేడ్ ఏజన్సీస్
విజయవాడ-1

# మంచి అమ్మ

చూడనే లేదు."

" ఈసారి రాదులే. జాగ్రత్తగా నేను చూస్తూ వుంటాను."

" ఏమ్మా సుందరి! నీకు దెబ్బ తగిలిందా ? నొప్పి వస్తోందా ? లేదులే."

" ఒరేయ్! ఇక ఆట చాలుగానీ ఇళ్లకు పోండి." — కసురుకుంది శకుంతల. ఒక్కళ్ళూ కిక్కురు మనలేదు — " ఇంకాస్సేపు ఆడుకుంటాం పిన్నీ!" అన్నాడు గోపీ ధైర్యం చేసి.

" ఏలాగో తగాడండి. నాకు నిద్ర వస్తోంది. కాస్సేపు నడుం వాలుస్తాను." శకుంతల తిన్నగా గది లోకి పోయి పడుకుంది.

పిల్లలు ఆట కొత్తగా పాటల్లోకి దిగింది.

పిల్లీ ... పిల్లీ ... మ్యావ్ — — మ్యావ్ ...
కుక్కా ... కుక్కా ... బౌ — — బౌ ...
మేకా ... మేకా ... మే — — మే ...
కాకీ ... కాకీ ... కావ్ — — కావ్ ...
ఆవూ ... ఆవూ ... అంబా —— అంబా ...

పాట జోరుగా సాగుతోంది. శకుంతలకి వెధవ పిల్లిపిల్ల కోసం బాబిగాడు చేసిన సాహసం అలా కళ్ళకి కట్టినట్టే వుంది. — " అమ్మో! అలా జిడ్డులా కుక్కని పట్టుకు వెళ్ళాడుగదా అదిగాని కోపంతో కరిస్తే ...... ఇంకేమ్మైనా వుంది ? ఎన్ని ఇంజక్షన్లు .. ఎన్ని మందు సీసాలు ..... ప్చ్! వాడికి పిచ్చి బాగా పట్టినట్టే వుంది —" విసుక్కుంటూనే నిద్రపోయింది.

* * *

సాయంత్రం నాలుగంటలు దాటింది. బాబిగాడి నాన్న మరో ఇద్దరు స్నేహితుల్ని తీసుకుని ఇంటికి వచ్చేవరకూ నిద్ర పోతూనే వుంది శకుంతల.

వీధి తలుపులు దడదడా చప్పుడవుతోంటే త్రుళ్లిపడి లేచి కళ్ళు నులుపుకుంటూ వెళ్లి గడియ తీసింది. " శకూ! తొందరగా పోవాలి. టీ కలిపి తీసుకొచ్చేయ్. మూడుకప్పులు ......" ఆర్డరు జారీచేసి స్నేహితుల్ని వెంట పెట్టుకుని గదిలోకి వెళ్లిపోయాడాయన.

శకుంతల హడావిడిగా కుంపటి అంటించి టీకి నీళ్ళు పడేసింది. వేరే గిన్నెలో నాలుగైదు చెంచాలు పంచదార వేసి పాలకోసం అలమారుకేసి వెళ్లేసరికి త్రుళ్లిపడింది—పగిలి ముక్కలై ఉన్న గాజు పెంకులూ ..... ఒలికి అలమారు కిందికి పాకిపోయిన పాల మడుగూ ...... ఏమిటో ఎలా జరిగిందో అర్థం కాలేదు ...... అయోమయంగా నిలబడి పోయింది శకుంతల. — అంతలోనే బాబిగాడి నాన్న కుంటు కుంటూ వచ్చాడు. " ఛీ! నీకు బొత్తిగా బుద్ధి లేదు. కుర్చీ వెనక్కిలాగి కూర్చునేసరికి మేజాకింద కాలి కేమిటో అంటింది. ఇల్లెలా తగలడుతోందో చూసు కోవూ ?"... అంటూ విరుచుకు పడ్డాడు కోపంగా. కాళ్ళు కడుక్కునేందుకు బాత్‌రూమ్‌కేసి పోయాడు కుంటుకుంటూ.

అంతా అర్థమైంది శకుంతలకి — అది వెధవ పిల్లిపిల్ల పనే. ఇది బాబిగాడి పనీను — దానికి పాలు పొయ్యబోయాడు కాబోలు ఎక్కడి వక్కడ ఇలా నాశనం చేసి ఎటో పరిగెత్తాడు — శకుంతలకి బాబిగాడిమీద కంఠం వరకూ కోపం ముంచు కొచ్చింది.

" ఇంకా ఎందుకలా నించున్నావ్ ? కాస్త తొందరగా టీ కలిపి తీసుకురా! బయటికి పోతాం. గది శుభ్రంగా కడిగేయ్." టవల్‌తో చేతులు తుడుచు కుంటూ వచ్చాడు — నాన్న.

శకుంతల భయ భయంగా అంది— "పాలు లేవండీ. ఇదిగో బాబిగాడు పాలగిన్న బద్దలు గొట్టి ఎటో పారిపోయాడు. ఇప్పుడు చూస్తే వరకూ నాకు తెలిసే తెలీదు. టీ డికాక్షన్ కూడా పెట్టాను కుంపటి మీద—"

బాబిగాడి నాన్న గాజు పెంకులూ— పాల మడుగూ— కళ్ళారా చూశాడు "ఛా, నువ్వెప్పుడూ ఇంతే. పిల్లలున్న ఇంట్లో, జాగ్రత్తగా పెట్టుకో వద్దూ ? నీకు మరీ బద్ధకం లేద్దూ!" అంటూ విసుక్కున్నాడు.

శకుంతలకి ఏడుపొచ్చినంత పనైంది— "పిల్లలుంటే బాగానే ఉండును పిల్లులు కూడాను— జాగ్రత్త చేసుకోటాలూ అవీ నాకివ్వాళ కొత్తా ఏవిటి ? నన్ను పడుకోనిచ్చి వాడిలా గందరగోళం చేస్తే...."

"సరే! సరే! పోనీ కాసిన్ని బిస్కట్లలునా తెచ్చి పెట్టు, అలా హోటల్‌కి తీసికెళ్తాలే."

భర్త గార్ని బయటికి పంపించి గదీ— వంటిల్లూ కడుక్కుని ఉస్సురని నిట్టూర్చింది శకుంతల— బాబిగాడి మీద కంఠం వరకూ ముంచు కొచ్చిన కోపం కాస్త తగ్గుముఖం పట్టింది — వాడు బొత్తిగా చిలిపి వెధవా కాడమ్మా! వెధవ పిల్లిపిల్ల మూలాన ఇలా తయారయ్యాడు గానీ, అంటూ స్వగతం చెప్పుకుంది.

కను చీకటి పడేవేళకు చంకలో పిల్లిపిల్లని మోస్తూ బిక్కుబిక్కు మంటూ ఇంటికి చేరాడు. బాబిగాడు. వాడికోసం ఒళ్ళంతా కళ్ళు చేసుకు ఎదురు తెన్నులు చూస్తోన్న శకుంతల వీధి చిడీల మీద కొడుకుని చూడగానే ఎదురెళ్లి నెమ్మదిగా మాట్లాడుతూ లోపలికి తీసుకు వచ్చింది— కప్పు బద్దలు కొట్టిన సంగతి గానీ— పాలు ఒలకబోసిన మాట గానీ ఎత్తలేదు ఆశ్చర్యంతో తల ముక్కలౌతున్న బాబిగాడికి శుభ్రంగా నీళ్లుపోసి దగ్గిర కూర్చుని అన్నం తినిపించింది—, వాడికీ సంతృప్తి కలిగే పిల్లిపిల్లకి కడుపు నిండా పాలు పోసింది.

"కాస్సేపు కూర్చుని చదువుకో." అంటూ పుస్తకాల సంచీ ముందు పడేసింది. బాబిగాడు బుద్ధిగా చదువుకుంటూ ఉన్నట్టుండి తలెత్తి చూస్తూ అడిగాడు.

"అమ్మా! పిల్లిపిల్ల రాత్రంతా ఎక్కడ పడుకుంటుంది ?"

"వంటింట్లో, జాగ్రత్తగా బుట్ట వేసిమూస్తాలే అదే పడుకుంటుంది పాంట్రీ. నీకేం బెంగ అక్కర్లేదు." అంది నవ్వుకంగా. బాబిగాడికి చాలా సంతోషం వేసింది. "అమ్మకి కూడా పిల్లి పిల్లంటే ఇష్టం వేస్తోంది కాబోలు మంచి అమ్మ." అను కున్నాడు.— చదువుకుంటూ చదువు చదువు కుంటూ నేల మీదపడి నిద్రపోతూన్న కొడుకుని లేవదీసి మెత్తటి పక్కమీద పడుకో బెట్టింది శకుంతల— "పగలంతా ఒక్క వరసన కాకిలా ఎగిరాడు వెర్రివెధవ." అనుకుంటూ,

తర్వాత చెయ్యాల్సిన కార్యక్రమం గుర్తు వచ్చేసరికి కాస్త భయం వేసింది— ఒక్కసారి బాబి

గాడి మొహంకేసి చూసింది. ఎంతో నిశ్చింతగా నమ్మకంగా— అమాయకంగా నిద్రపోతున్నాడు.

తెల్లారి లేచి అడిగితే తనేం చెప్పాలి ?— దేవుడా దేవా !—

ఆ ఏదో చెప్పవచ్చును ఏడిస్తే కాస్సేపు ఏడ్చి ఊరుకుంటాడు. అంతేగానీ రోజూ ఈ గోలెక్కడ భరించగలదు తను ? వాడేమో బడికి ఎగనామం పెట్టి ఆటల్లో పడితే ఏం చెయ్యగలదు ?— ఏమైనా సరే ఇక ముందువెనక లాలోచించ కూడదు.

గడిచిపోయిన పగలంతా ఒక్కసారి చక్రంగా కళ్ల ముందూ తిరిగి కాఠిన్యం నిండి పోయింది శకుంతలలో— గబగబా వెళ్లి వంటింటి గొళ్లెం తీసింది— మ్యాఁవ్.. మ్యావ్... అంటూ కాళ్లకి అడ్డం పడుతూ పిల్లిపిల్ల— దాన్ని అరవనివ్వకుండా గట్టిగా పట్టుకుని గబగబా వెళ్లి కిటికీ లోంచి బయటికి గెంటేసింది. దబ్బుమన్న చప్పుడు వినకుండానే భళ్ళున కిటికీ తలుపులు మూసేసింది — "అమ్మయ్య. బ్రతికాను.— ఎక్కడికో మరో ఇంటికి అదే పోతుంది. ఈ ఇళ్ళని నిర్బాకమా ఏమిటి ?"

ఎంత నచ్చ జెప్పుకున్నా ఏదో భయంకరమైన పని చేసినట్టు భయం పట్టుకుంది పాపం ఆ కటిక చీకట్లో పసిముండ ఎటు పోతుందో ! ఏ కుక్క నోట కరుచుకు పోతుందో !— ఆ తన పిచ్చి ! ఏమీ కాదు. అదే ఉంటుంది నిక్షేపంలా ఆయుష్షు ఉండాలిగానీ ఎవ్వరూ ఏమీ చెయ్యలేరు. అది పుట్టినప్పటి నుంచీ తనే పెంచిందా ఏమిటి ?

"సుందరీ ! మ్యావ్ ! ఇటూ ! ఇటూ !" నిద్రలో కలవరిస్తున్నాడు బాబిగాడు— ఎంతో బ్రహ్మాండం మీద పట్టిన నిద్ర కాస్తా చెదిరి పోయింది. లైటు వేసి చూసింది— అర్ధరాత్రి ఒంటి గంట దగ్గర!

"సుందరీ— సుందరీ అంటాడేం వీడు ? సుందరి ఎవరూ ?" అన్నాడు నిద్రమత్తుగా బాబిగాడి నాన్న.

శకుంతల గుండెల్లో రాయి పడింది— "ఎవరో బళ్లో పిల్ల." అంది అటు తిరిగి పడుకొంటూ— ఎంత ప్రయత్నించినా మళ్లా కన్ను మూత పడలేదు— తీరా తను పిల్లిపిల్లని బయట పారేసింది వీడు గానీ దానికోసం బెంగ పెట్టుకొనేలాగ ఉన్నాడు తెల్లారి ఏం జవాబు చెప్తుంది ? అంత పనెందుకు చేశావని ఈయన గారు మండి పడతారేమో ! కొడుకంటే ఈయనకి గాబ్రమైనాయె— అయ్యో పాపం ! ఆ పసి ముండ ఈ కటిక చీకట్లో ఎక్కడ ముడుచుకు పడుకుందో! మ్యావ్— మ్యావ్. మంటూ ఎంత అరుస్తోందో!

ఎందుకో శకుంతలకి తను చేసిన పని చాలా తప్పనిపించింది గొడ్డు దానిలా అలాంటి పని ఈ చేతులతో ఎలా చేశానో అని తిట్టుకొంది. పోనీ జరిగిందేదో జరిగింది ఇప్పుడేం చెయ్యాలి ? అది మళ్లా ఎక్కడ దొరుకుతుంది ? ఈ పాటికి ఏ ఇంటి వాకిట్లో పోయి ఉండదూ ? ఎవరిళ్లల్లోకైనా దూరి ఉండదూ ?— అలా అయితే ఇంకేం కొనాకి మహారాజులాగే ఉండును— తర్కించుకుని తర్కించుకుని ఓ నిర్ణయానికి రాగలిగింది— చీకటితోనే లేచి ఇంటి చుట్టూ వెదికితే సరి. ఇరుగు పొరుగూ వాళ్లని అడిగితేసరి. అదే దొరుకుతుంది.— ఓ గంట ఆలస్యంగానైనా దొరుకుతుంది గానీ దేశాలు తెగించి పోదుగా ? వెతికి తెచ్చి మళ్లా జాగ్రత్తగా ఇంట్లో పెట్టుకోవచ్చు. వాడి సరదా తీరనూ తీరుతుంది. తన బెంగా తగ్గుతుంది. పూటకో గిన్నెడు పాలు తప్పవి కావనుకుంటే పిల్లి పిల్లా బ్రతుకుతుంది—

అప్పటికి కాస్త శాంతపడింది శకుంతల మనస్సు— ఓ నిద్రకూడా పట్టింది కాస్సేపటికి.

చిమ్మ చీకటితోనే లేచే శకుంతలకా ఉదయం మెలకువ వచ్చేసరికి భళ్ళున తెల్లవారింది. తెల్లవార్లూ నిద్రలేక పోవటం చేతో ఏమో తెల్లవారు జామున బండ నిద్ర పట్టేసింది— పని మనిషి వచ్చి దబదబా తలుపులు బాదుతోంటే గబగబా లేచి తలుపులు తీసింది—

ఎదురుగా రోడ్డు మీదేదో గుంపు !

దారే పోయేవాళ్లంతా ఆగి తొంగి చూస్తూ ఏమిటేమిటో మాట్లాడుకుంటూ పోతున్నారు— గడబిడగా ఒకటే గోలగా ఉంది.

"ఏమిటే అప్పలమ్మా అది ? ఏమైందక్కడ?" ఆత్రుతగా అడిగింది శకుంతల.

"పిల్లి పిల్లమ్మా ! బండి కింద పడ్డాది."

"పిల్లిపిల్లా.... ? చచ్చి పోయిందా ?"

"బండి సరాసరి మీద నుంచి పోతే దాని పేణం ఎంతమ్మా ? ఎప్పుడో పోనాది. రక్తం మడుగులో పడుంది."

"ఎలాంటి పిల్లి పిల్లే అది ? తెల్లగా ఉందా ?"

"లేదమ్మా ! నల్లగా ఉంది. బొత్తిగా పసిదానిలా ఉంది"

ఇక వినలేక పోయింది శకుంతల. బావురుమని ఏడవాలనిపించింది. గబగబా గదిలోకి పోయి బాబిగాడికేసి చూసింది. వాడు ప్రశాంతంగా గాఢంగా నిద్రపోతున్నాడు ఏం చెప్పాలి వాడికి ? ఈ సంగతి వింటే ఏమైపోతాడు వాడు ?— శకుంతల కళ్లల్లో నీళ్ళు తిరిగాయి.

ఏడు గంటల ప్రాంతంలో బాబిగాడి నాన్న లేచాడు— "ఒరేయ్ నాన్నా ! ఇంకా ఏం నిద్దరా ? లేవరాదూ ? మొహం కడుక్కుందువు" అంటూ కొడుకుని లేపబోయాడు.

"ఆఁ ఆఁ వాణ్ణి లేపకండి లేపకండి పడుకోనివ్వండి ఇవ్వాళ ఆదివారమేగా ? బడిలేదు చదువూ లేదు వాడే లేస్తాడు వాడే లేస్తాడు" అంటూ వారించింది శకుంతల కంగారుగా.

అంటీ అంటకుండా దుప్పటి కప్పబోతే బాబిగాడు మెలుకువ వచ్చి లేవనే లేచాడు నవ్వుతూ.

★

"హాహ్హహా...! యిందాకటి పేపర్లో నా పరీక్షపోయిందా? కానీ— ఈ పేపర్లో పాసయ్యాను......హ్హ హ్హ హ్హా......!"